



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం 24 మార్చి 2025 4 పేజీలు



# బెల్ట్ షాప్ కేరాఫ్ విలేజ్

- గ్రామాల్లో బెల్ట్ షాప్‌లు అన్ లిమిటెడ్
- పల్లెల్లో పదుల సంఖ్యలో బెల్ట్ షాప్‌లు, అధిక ధరలతో మద్యం విక్రయాలు..
- దాబాల పేరుతో మద్యం విక్రయాలు, సిట్టింగ్‌లు పెట్టినా పట్టించుకోని అధికారులు
- ఒక్కో గ్రామంలో డజన్ మించిపోతున్న బెల్ట్‌షాప్‌లు, యదేచ్ఛగా గుడుంబా విక్రయాలు..

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు అంటారు,కానీ ఆ పల్లెల్లో నిషా నషాణానికి అంటుంది, నిరంతరం నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ మాముళ్ల మత్తుతో పడకేసింది,దీంతో పల్లెలు మద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి,వాడ వాడలో ఓ బెల్ట్ షాప్ లు,గుడుంబా షాప్ లతో వారి వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలు గా మారింది....

2లో



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పోచారం

సూర్య- బాన్సువాడ ప్రతినిధి

రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆదివారంబాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఆయననివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 55 చెక్కులను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదవారిని ఆదుకునేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని 24 మంది లబ్ధిదారులకు రూ.24, 02,784, బాన్సువాడ గ్రామీణ మండలం 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596,మొత్తం 55 లబ్ధిదారులకు రూ.55,06,380 అందజేశారు. కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అధికారులు, ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





## ఇందూర్ తిరుమలలో - శ్రీనివాసుని కళ్యాణం.

సూర్య - మోపాల్,



నిజమాబాద్ జిల్లా, మోపాల్ మండలం లోని నర్సింగ్ పల్లి గ్రామంలో గల ఇందూర్ తిరుమల ఆలయంలో భ్రమ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీవారి కళ్యనో నోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారి కల్యాణన్ని తిలికించారు. కల్యాణ వేడుకల్లో "దిల్ రాజ్, దంపతుల నృత్యం అలరించింది. దేవనాథ జీయర్ స్వామి, గంగోత్రి రామానుజదాస్ స్వామి, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరిగాయి. వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు, నిర్మాతలు, దిలరాజ్, షిరీష్, వీరితో పాటు, దర్శకుడు వంశీ పైడిపల్లి, సతీష్, విగ్నేష్, రచయిత, చిన్ని కృష్ణ, నటులు, జబర్దస్త్ వేణు, మధు, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు పక్కా గృహాలు కల్పించడమే లక్ష్యం.

### - ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు

సూర్య- బాన్సువాడ ప్రతినిధి.

జుక్కల్ నియోజకవర్గం లోని ప్రతి పేదవారికి పక్కా గృహాలు అందిం చడమే లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు అన్నారు. ఆది వారం జుక్కల్ నియోజకవర్గం లోని జుక్కల్ మండలం బంగారు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ప్రతి పేదవాడు సొంత ఇంట్లో ఉండాలని ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. గ్రామాలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కోట్ల రూపాయలు హెచ్చిస్తున్నామన్నారు. దోస్పల్లి నుంచి జుక్కల్ వరకు వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. నాణ్యత తో రోడ్లు వేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యే ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జుక్కల్ పీఏసిఎస్ చైర్మన్ శివా నంద్ అప్ప, యూత్ అధ్యక్షులు సతీష్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి గౌడ్, నాయకులు రమేష్ దేశాయ్, రాములు సెట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాప్ కేరాఫ్ విలేజ్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

నియోజకవర్గంలోని పల్లెల్లో బెల్ట్ షాప్‌లు కిరాణా షాప్ ల్లా వెలుస్తున్నాయి, అరికట్టాల్సిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహారి స్తున్నారు,వెరసి అమ్మకాలకు అంతులేకుండా పోతుంది.ధరలకు నియంత్రణ లేకుండా పోతుంది. ఒక్కో గ్రామంలో పదిహేనుకు పైగా బెల్ట్ షాప్ లు నిర్వహించినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు...

**- ఫర్మిషన్ లేదు....కానీ బెల్ట్ షాప్, సిట్టింగ్**

వాస్తవానికి దాబాలు నిర్వహించినప్పుడు కేవలం తినడానికి మాత్రమే తినాల్సిన వస్తువులను తయారు చేసి ఇవ్వాలి, అలాకాకుండా దాబాలు పెట్టి అందులో మద్య విక్రయిస్తూనే ఆ పక్కన సిట్టింగ్ పెడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, జాతీయ రహదారిలో ఇంకా పలు గ్రామాల్లో ఇలాగే దాబాల పేరుతో సిట్టింగులు పెట్టి దర్జాగా నిర్వ హిస్తున్నారు. ఇలా ఎలాంటి పర్మిషన్ లేకుండా దాబాల్లో సిట్టింగ్లు పెట్టడం వల్ల పలుమార్లు గొడవలు కూడా దారితీసింది, అయినా సంబం ధిత అధికారులు మాత్రం స్పందించకపోవడం కోసమెరుపు..

**- ఒకే గ్రామంలో డజన్ బెల్ట్ షాప్**

చాలా గ్రామాల్లో డజన్ పైగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు,బెల్ట్ షాప్‌లు నిర్వహించటమే తప్పైతే ఇన్నేసి షాప్‌లు నిర్వహి స్తున్న అధికారులు ఏం చేస్తున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న...

**- యదేచ్ఛగా గుడుంబా విక్రయాలు,అనారోగ్యపాలవుతున్న ప్రజలు**

నియోజకవర్గంలోని మండలాల్లో ప్రతి గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్నారు, వందల్లో కొనుగోలు చేయలేని నిరుపేదలు వలస కూలీలు నిత్యం మద్యం సేవించేవారు తక్కువ ధరకు వస్తుందని గుండుబాని సేవిస్తున్నారు,ప్రజలకు గుడుంబా తాగడం వల్ల తీవ్రమైన అనారోగ్యం చేస్తుంది అసలు గుడుంబా నియంత్రణపై ఎక్సైజ్ శాఖ మీనమేషాలు లెక్కిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.

**- మత్తులో కుటుంబ కలహాలు, నిత్యం గొడవలు**

నియోజకవర్గంలోని గ్రామాల్లో పచ్చని ఇళ్లల్లో ఓవైపు మద్యం, మరోవైపు గుడుంబా చిచ్చు పెడుతుంది, విచ్చలవిడిగా మద్యం మరోవైపు గుడుంబా దొరకడంతో మద్యం ప్రియులు గుడుంబా సేవించేవారు రోజురోజుకు పెరుగు తున్నారు, చిన్న చిన్న పండగల నుండి ప్రతి దానికి మద్యాన్ని సేవిస్తున్నారు, మద్యం మత్తులో పిల్లల్లో చిన్న చిన్న గొడవలు పెద్ద గొడవలుగా మారి పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి. ఇప్పటికైనా గ్రామాల్లో బెల్ట్ షాపులు మరోవైపు గుడుంబా సెంటర్లను మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా భగత్ సింగ్ రాజ్ గురుదేవ్ 94వ వర్ధంతి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివప్రసాద్**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి




అఖిల భారత విద్యార్థి సమైక్య. ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ రాజు గురుదేవ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు .ఎల్. దశరథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజు గురు సుగుదేవ్ ఆశలను కొనసాగిస్తామని అదేవిధంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని. భగత్ సింగ్ వర్ధంతిని జయంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు దేశ స్వతంత్రం కోసం ఇంగ్లీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరులని వారన్నారు ఒక మనిషిని మరో మనిషి దోపిడి లేని సమాజం కావాలని అందరి సమాన త్వంగా బతకాలని బానిసత్వాన్ని కొనసాగించరాదని దేశ సంపదను కొల్ల గొట్ట రాదని ప్రతి పౌరునికి దేశంలో స్వతంత్రంగా బ్రతికే హక్కు ఉండాలని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈరోజుకు 94 సంవత్సరాలు అవుతున్న దేశంలో తెల్లదొరలు పోయిన తర్వాత మరోసారి నల్లదొరలుగా దేశాన్ని దోచుకుంటున్నారని వారన్నారు ఇప్పటికైనా భగత్ సింగ్ కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకోదామని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ జిల్లా నాయకులు ఎల్. సంపత్ జస్వంత్ రాజు సాయి సనత్ నిరంజన్ గణేష్ రాజకుమార్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు దేవయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు

సూర్య- బిక్కనూర్

రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు పూర్తి సహకారం ఉంటుందని, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర్తి ప్రీతమ్ చెప్పారు. ఆదివారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్, నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 25న గిరిరాజ్ కళాశాలలో ఉద్యోగ మేళా.

సూర్య - మోపాల్

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఈ నెల 25న తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ కేరీర్ గైడెన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామ్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్ డీ ఎఫ్ సీ, యాక్సిస్ బ్యాంకులు శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో నియామకాలు ఉంటాయని వెల్లడించారు. 50 శాతం మార్కులతో డిగ్రీ, బీటెక్ లో ఉత్తిరునులై, 30 ఏళ్ళలోపు వారు ఆర్యులన్నారు. ధ్రువ పత్రాలతో మంగళవారం ఉదయం 10గంటలకు కళాశాలలో హాజరు కావాలని అన్నారు. వివరాలకు టీఎస్ కేజీ మెంటర్ శ్రీకాంత్ ( 9059344379) ను సంప్రదించాలని సూశించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

సూర్య కమ్మర్ పల్లి



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని ఉప్లూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున ఆర్మూర్ లైఫ్ హాస్పిటల్ ధన్వంతరి విజయయాత్ర-2 లో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉప్లూర్ తోపాటు శ్రీ రాజరాజేశ్వరి నగర్ కాలనీ మరియు నాగపూర్, దమ్మన్నపేట గ్రామాల ప్రజలు వైద్య శిబిరానికి తరలి వచ్చారు. డాక్టర్ భాను రామగిరి (ఎండి జనరల్ ఫిజీషియన్, దయాబెటా లజిస్ట్), డాక్టర్ శ్రీకాంత్ లోయ (డిఎం న్యూరో), డాక్టర్ స్రవంతి రెడ్డి (ఎం డి డి జి ఓ), వైద్య సేవలు అందించారు. 210 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారుగా 30 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం చైర్మన్ రేగుంట దేవేందర్, నాయకులు యెనెడ్ల మురళి, చిన్నారెడ్డి నందగిరి దయానంద్ బోనగిరి లక్ష్మణ్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వేణు పాల్గొన్నారు

## భగత్ సింగ్ త్యాగం యువతకు ఆదర్శం...

సూర్య- నవీపేట్:



భారత స్వతంత్రం కోసం భగత్ సింగ్ చేసిన ప్రాణత్యాగం యువతకు ఆదర్శం కావాలని సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో గల భగత్ సింగ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయక్ వాడి శ్రీనివాస మాట్లాడుతూ. భగత్ సింగ్ 13వ ఏటనే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రష్యాలో ఎర్రజెండా ప్రభుత్వం రావడాని చూసి మార్క్సిజానికి ఆకర్షితుడై గద్దర్ పార్టీ లాంటి విప్లవ పార్టీలో పోరాటం చేసి ప్రజాస్వామ్య వాద బ్రిటిష్ కు వ్యతిరేకంగా స్వతంత్ర ఉద్యమంలో చురుగా పాల్గొన్న వీళ్లను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం కాన్పూర్ మీరట్ పెషవర్ కుట్ర కేసులను పెట్టి నిర్ధాక్షణంగా 1931 మార్చ్ 23న ఉరి తీసిన వారి ఆశయాలు 94 ఏళ్లుగా కొనసాగిస్తూ బ్రతికున్నవారిలాగే వారి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, దేవేందర్ సింగ్, వసంత్ పాల్గొన్నారు.

## ఇందూర్‌లో రాష్ట్ర మహా సభలు.

సూర్య - మోపాల్,

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహా సభలు జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమయ్య పెర్కన్నారు. నగరంలోని సీ పీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 25,26,27, తేదీల్లో సభాలు జరుగుతాయని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు ప్రెస్ క్లబ్, నుంచి గొనె రెడ్డి మండపం వరకు ప్రదర్శన ఉంటున్నదని అన్నారు. అక్కడే బహిరంగ సభ కొనసాగుతుందని చెప్పారు. అఖిల భారత కిషన్ సభ, జాతీయ అధ్యక్షుడు రాజన్, సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు హేమంత రావు, హాజరు అవుతారని చేప్పారు. రైతులు, కార్మికులు, అధిక సంఖ్యలో హాజరు కావాలని పులుపు నిచ్చారు, సమావేశంలో సుధాకర్, రాజేశ్వర్, రాజిరెడ్డి, నర్సింలు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం

సూర్య వేల్పూర్



వేల్పూర్ మండల కేంద్రంలోని 1976 - 77 సంవత్సరానికి గాను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపారు. తమతో పాటు ఉన్న కొంతమంది స్నేహితులు మరణించడం బాధాకరమైన విషయమని సంతాపం వ్యక్తం చేశారు. అలాగే ఈ స్థాయిలో ఉన్న మాకు పాఠాలు నేర్పిన గురువులను గుర్తు చేసుకుంటూ వారికి ధన్యవాదాలు తెలిపారు. స్నేహం అనేది జీవితంలో ఎనర్జీ లాంటిదని దానిని ఎవరు అందించలేని అన్నారు. విద్యార్థుల్లో ఒక్కొక్కరు ఉన్నత స్థాయిలో సమాజానికి సేవ చేసిన వారు ఉన్నారు. వీరు అప్పటినుండి ఇప్పటివరకు అందరికీ స్ఫూర్తి దాయకంగానే ఉన్నారు.

## సిలిండర్ పేలి ఒకరికి తీవ్ర గాయాలు

సూర్య రెంజల్

ప్రమాదవశత్తు సిలిండర్ పెల్లి ఒకరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికుల సమాచారం. స్థానికుల సమాచారం మేరకు రెంజల్ మండల కేంద్రంలోని నాంతాబాద్ మోతిలాల్ అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున సిలిండర్ పేలడంతో మంటలు చెల్లరేగి శరీరానికి కలడంతో పాటు గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు స్పందించి సిలిండర్ మంటలను ఆపివేసినట్లు తెలిపారు. అనంతరం గాయాల పాలైనటువంటి మోతిలాల్ ను 108 లో చికిత్స నిమిత్తం నిజామబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు

## కట్టమైసమ్మకు బోనాలు

సూర్య మాక్లూర్



మండలంలోని బోర్గం (కే) గ్రామంలో కట్ట మైసమ్మ బోనాల పండుగను ఆదివారం గ్రామ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాలను తీశారు. డప్పు వాయిద్యాలతో కట్ట మైసమ్మ వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు .గ్రామంలో పాడి, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అద్యక్షులు మెడీద గంగాధర్, సభ్యులు రాంపురం గంగాధర్, మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి..

సూర్య- నవీపేట్:



మండల కేంద్రంలో ఆటో యూని యన్ ఆధ్వర్యంలో చలో పార్ల మెంట్ పోస్టర్లను ఆటో యూని యన్ జిల్లా అధ్యక్షుడు కటారి రాములు, సయ్యద్ ఫసిద్దిన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. రాము లు మాట్లాడుతూ. ఆటో కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనాన్స్ ల వేధింపులు విపరీతంగా పెరిగాయని వేధింపులు మానుకొనియెడల వారిపై పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీస్, ఆర్టిఏ వేధింపులు అరికట్టాలన్నారు. గృహలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికుల జీవనాధారం బాగా దెబ్బతిన్నందున వారికి సంవత్సరానికి 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాయక్ వాడి శ్రీనివాస్, ఆంజనేయులు, కబీర్ ఖాన్, రాజారాం, అర్జున్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాంటన్ పార్క్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన లోయపల్లి నర్సింగ్ రావు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి




స్థానిక లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక క్లబ్ కార్యాలయంలో ఆ సంస్థ గవర్నర్, దీపక్ భట్టాచార్జి ఆధ్వర్యంలో నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాంటన్ పార్క్ హైదరాబాద్ అధ్యక్షుడిగా మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలపై చెప్పినందుకు మన క్లబ్ అభివృద్ధి కొరకు తాను ఎల్లప్పుడూ ముందుం టానని ఆయన అన్నారు అంతే కాకుండా ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా క్లబ్ ఆధ్వర్యంలో వారికిచ్చి చేదోడు వాదోడుగా క్లబ్ నిలబడుతుందని ఆయన అన్నారు అంతే కాకుండా క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా టి. రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ ఎస్. ఎన్. రెడ్డి భీమిడి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాంటన్ పార్క్ హైదరాబాద్ సభ్యులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారుల నియామకం...

## - నూతన ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరపు ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ముఖ్య ఎన్నికల అధికారిగా ఎర్రం విగ్నేష్ ఎన్నికల అధికారులు జి మధుసూదన్ గౌడ్, బిట్ల రవి లను నియమిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఆదివారం రోజు బార్ అసోసియేషన్ హాల్లో నియామక పత్రాలు అందజేశారు శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ ఇతర సభ్యుల సమక్షంలో హైదరాబాద్ లో అసోసియేషన్ అధ్యక్షుడు తో జరిగిన సమావేశంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులను



నియమిస్తూ జరగబోయే ఎన్నికలను షెడ్యూల్ రీ షెడ్యూల్ చేస్తూ ఏప్రిల్ 11వ తేదీన ఎన్నికల నిర్వహించాలని ఉత్తరులను జారీ చేసినట్లు పేర్కొన్నారు బార్ కౌన్సిల్ కు మరియు నిజామాబాద్ అసోసియేషన్ మధ్య సమాచార లోపంతో అడా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిసింది ఎన్నికలు పూర్తిగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గం వివరాలను రాష్ట్ర బార్ కౌన్సిల్ సమర్పించాలని బార్ అసోసియేషన్ ను కోరారు తెలిపారు ఈ మేరకు ఎన్నికల అధికారులు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నియమ నిబంధన కనుగొనంగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులు జిల్లా కోర్టు ఆవరణంలోని బార్ అసోసియేషన్ లో నిర్వహి ంచ బడతాయని బార్ అసోసియేషన్ న్యాయ వాదులు పట్ల గౌరవం ఉన్నదని సభ్యులందరి సహకారంతో ఎన్నికలు నిర్వహి స్తామని కనుక న్యాయవాదులందరూ ఎన్నికల్లో పాల్గొని విజయ వంతం చేయాలని జగన్ కోరారు ఈ కార్యక్ర కమంలో బార్ అసోసియేషన్ కార్యర్శి వసం తరావు ఉపాధ్యక్షులు ఉన్ని పెండెం రాజు కోశా ధికారి ఎ దీపక్, గ్రంథాలయ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ సీనియర్ న్యాయవాదులు పడిగెల వెంకటేశ్వర్ శివాజీ భోస్లె రవి పాల్గొన్నారు.



## పెద్దమల్లారెడ్డిలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

**సూర్య- భిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డిలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గౌరిగె నర్సింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామి, వెంకాయల రవి, గ్రామ అధ్యక్షులు చెట్కూరి భూపాల్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహిపాల్, ఎర్రోళ్ల పోచయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ఏకగ్రీవ తీర్మానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక కుమార్ గల్లి ప్రాంతంలో ఉన్న పాత సిద్ధ రామేశ్వర ఆలయంతో పాటు, కాళికాదేవి ఆలయం, ఊరడమ్మ ఆలయం ఇతర ఆలయాల అభివృద్ధికి పట్టణ వాసులతోపాటు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని కుమార్ గల్లి అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో కాలనీతోపాటు కాలనీ పరిసర ప్రాంతాలలో ఉన్న ఆలయాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని కాలనీ అభివృద్ధి కోసం అఖిలపక్ష నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ప్రాచీన పుణ్యక్షేత్రమైన పాత సిద్ధ రామేశ్వర ఆలయానికి మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయాలని, అలాగే కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు దాతల సహాయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ గల్లి అఖిలపక్ష నాయకులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా మానవ హక్కుల సహాయక సంగం అధ్యక్షుడిగా మోసర్ల శ్రీకాంత్ రెడ్డి


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా మానవ హక్కుల సహాయక సంగం జిల్లా అధ్యక్షుడిగా మోసర్ల శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్, కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సలీం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రజల హక్కుల కొరకు నిరంతరం పాటుపడతానని తెలిపారు. జిల్లాలోని ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన తాను ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మానవ హక్కుల పరిష్కారంలో అందరికీ న్యాయం జరిగేలా చర్యలకు తన వంతు బాధ్యతగా సహకరిస్తానని ఆయన అన్నారు. తనపై ఇంత పెద్ద బాధ్యత ఉంచినందుకు కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సలీం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య మాక్లూర్**



మండలంలోని బోర్గం (కే),చిక్లీ గ్రామాలకు చెందిన రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఇంచార్జి ఎస్ఐ లక్ష్మయ్య కథనం ప్రకారం బోర్గం (కే) గ్రామ శివారులో గల పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారాన్న పక్క సమాచారం మేరకు అలాగే చిక్లీ గ్రామంలో అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## స్విమ్మింగ్ పూల్‌లో చిన్నారుల సందడి.

**సూర్య - బాన్సువాడ ప్రతినిధి.**

వేసవి ఆరంభంలోనే భానుడు ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. భగభగ మండుతున్న ఎండలతో బేజారవుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి చల్లటిశీతలపానీయాలు సేవిస్తూ సేద తీరుతున్నారు. చిన్నారులు ఆదివారం, సెలవు దినాల్లో స్విమ్మింగ్ పూల్ వైపు పరుగులు తీస్తున్నారు. బాన్సువాడ పరిసర ప్రాంతా లలో ఇటీవల కాలంలో పలు స్విమ్మింగ్ పూల్లు ఏర్పాటు చేశారు. బాన్సువాడకు సమీపంలోని పిట్లం రహదారిలో రాంపూర్ కి దగ్గరగా ఉన్న పి ఆర్ సిమ్మింగ్ పూల్ కి వెళ్లడానికి చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు. ఆదివారం వచ్చిందంటే చాలు తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి స్విమ్మింగ్ పూల్ లో సేద తీరడానికి పరుగులు పెడుతున్నారు. స్విమ్మింగ్ పూల్ వద్ద నిర్వాహకులు శీతల పానీయాలు, తినుబండరాలను అందుబాటులో ఉంచడంతో, ఉత్సాహంగా గంటల తరబడి జలకాలాడుతున్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు నామ మాత్రం రుసుము వసూలు చేస్తున్నడంతో సెలవు దినాల్లో స్విమ్మింగ్ పూల్ తీసుకెళ్లాలని తల్లిదండ్రుల వద్ద చిన్నారులు మారం చేస్తున్నారు. ఆదివారం, సెలవు దినాల్లో స్విమ్మింగ్ పూల్లు చిన్నారుల కేరింతలు, జలకాల ఆటలతో సందడి సందడిగా కనిపిస్తున్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి చిన్నారులు స్విమ్మింగ్ పూల్ లో చల్లటి నీటిలో సేద తీరుతూ సెలవు దినాల్ని ఎంజాయ్ చేస్తున్నారు.

## విద్యార్థి సేన ఆధ్వర్యంలో భగత్ సింగ్ కి కొవ్వొత్తులతో ఘన నివాళి..!!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



" ఉరి కంబాన్ని ముద్దాడిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ " కొత్మీర్కర్ వినయ్ కుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్రనాయకుడిగా నిల్చిన మహానాయకుడు. ఆయన జీవితం, పోరాటం, మరియు ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దృక్పథాన్ని, మానవ హక్కుల రక్షణను ప్రోత్సహించాయి. భగత్ సింగ్ ధైర్యం, త్యాగం, మరియు స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం సమాజంలో మార్పు కోసం, అసమానతలకు వ్యతిరేకంగా నిలబడడానికి, యువతను ప్రేరేపించాయి అన్నారు. భగత్ సింగ్ యొక్క పోరాటం కేవలం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూల్చడమే కాకుండా, భారతదేశంలోని అన్ని వర్గాలకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మరియు న్యాయం కోసం తన జీవితం అర్పించిన మహానాయకుడిగా ప్రపంచం చరిత్రలో నిలిచారు. ఆయన చూపించిన మార్గంలో యువత ఉత్సాహంగా, ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజంలో నిజమైన మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సురేష్, నాగరాజు, గోరవ్, కళ్యాణ్, జాదవ్, శ్రీకాంత్, వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం..

### - ప్రతిభా పరీక్షలు విద్యార్థుల భయాన్ని తొలగిస్తాయి...

### - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు..

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కే అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళిక తో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్షల రూపాయల ప్యాకేజీని ఇంజనీరింగ్ విద్యార్థులు పొందుతున్నారని దాని కోసం సరియైన గైడెన్స్ తీసుకుని విద్యార్థులు జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పరీక్ష అంటే భయాన్ని వదిలి అనుకూల వాతావరణం పెంపొందించుకుంటే ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ప్రిన్సిపాల్ దత్తాద్రి,కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,గంప ప్రసాద్ అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్,మహేష్ నరేష్,ధర్మపురి,శేఖర్,నవీన్,శ్రీ వాణీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మాడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించిన హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పనులను ఆదివారం హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయపాల్ రెడ్డి పరిశీలించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టిచ్చేందుకు ముందుకొచ్చింది. 5 లక్షల రూపాయల వ్యయంతో ఇల్లు నిర్మాణం పనులు ఎలా నిర్మాణం చేయాలని హౌసింగ్ అధికారులు మండలానికి ఒకటి మాడల్ ఇందిరమ్మ భవనాన్ని నిర్మాణం పనులు చేపట్టారు. అందులో భాగంగానే లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ మాడల్ భవనాన్ని ఆయన సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారంగానే ఇందిరమ్మ మాడల్ హౌస్ నిర్మాణ పనులు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఇట్టి నమూనా ప్రకారంగానే ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని పేర్కొన్నారు. వీరి వెంట డిఈ సుభాష్,ఎంపీడీవో నరేష్,ఏఈ అశోక్ ఉన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆఫీస్ ముట్టడి

## - ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం....

**22 సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు పాస్ చేసిన అమలు చేయకపోవడం దురదృష్టకరం వెంటనే అమలు చేయాలని ప్రధానమంత్రి మోడీ దిష్టి బొమ్మ దహనం తక్షణమే మహిళలకు సముచిత స్థానం కల్పించాలి అని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వంలో మహిళలపై అణచివేత ఇంకెంతకాలం. మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణమే అన్ని రంగాల్లో అమలు చేయాలి. మహిళలకు పెద్ద పీట వేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ అని గంట పదంగా చెప్పగలను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ , కామారెడ్డి జిల్లా మహిళా




అధ్యక్షురాలు/ఎక్స్ మున్సిపల్ కౌన్సిలర్. రాష్ట్రస్థాయి ఉద్యమంలో పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూర్యప్రతినిధీ తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూస్తుందని వెంటనే మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని ఆమె డిమాండ్




చేశారు. తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో సుమారు 50 మంది మహిళలతో పాటు ఈ ధర్నాలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం

**- పాల్గొన నున్న ఎమ్మెల్యేలు ప్రభుత్వ సలహాదారు కాంగ్రెస్ నాయకులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సోమవారంరోజున మధ్యాన్నం 3 మూడు గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుభం కన్వెన్షన్ హాల్ ప్రత్యేక సమావేశ కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ , జహరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ షెట్కార్ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్మోహన్ రావ్ జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత్ రావ్ తెలంగాణ అగ్రో చైర్మన్ కాసుల బాల్ రాజు మాజీ శాసన సభ్యులు సయ్యద్ యూసూఫ్ అలీ పీసీసీ అబ్జార్వర్ కత్తి వెంకస్వామి (కామారెడ్డి) నరేష్ జాదవ్ ( ఎల్లారెడ్డి %డ% జుక్కల్ ) కొట్నక తిరుపతి ( బాన్స్ వాడ) జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్. యూత్ కాంగ్రెస్, యన్ యస్ యూ ఐ, బి సి సెల్, మైనార్టీ సెల్, స్ సి సెల్ ,స్ టి సెల్, సేవాదళ్ అనుబంధ సంస్థలు. మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు హాజరు కావాలని మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ, సింగిల్ విండో చైర్మన్ లు మాజీ ఎంపిటిసి లు మాజీ సర్పంచ్ లు మాజీ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త అభిమానులు తదితరులు పాల్గొంటారు.

## కేంరాజ్ కల్లాలి నుంచి మిర్జాపూర్ వరకు మహా పాదయాత్ర

**సూర్య- బాన్సువాడ ప్రతినిధి.**

జుక్కల్ నియోజకవర్గం, జుక్కల్ మండలంలోని కేమ్రాజ్ కల్లాలి నుంచి ప్రసిద్ధిగాంచిన ఆంజనేయస్వామి ఆలయం మిర్జాపూర్ వరకు ఈనెల 24 నుంచిమహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు హనుమాన్ దీక్ష సేవా సమితి, గ్రామ ఆంజనేయ స్వామి భక్తులు, గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ దేశాయ్ లు తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి గ్రామస్తులతో కలిసి హనుమాన్ దీక్ష స్వాముల మహా పాదయాత్ర ప్రారంభం అవుతుంది అన్నారు. ఈ పాదయాత్రలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొంటారుఅని తెలిపారు. పాదయాత్ర లో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ, హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గా ప్రసాద్ స్వామీజీతో పాటు గురు స్వాములు పాల్గొంటారని తెలిపారు. మహా పాదయాత్ర సందర్భంగా పాదపూజ, మహా అన్న ప్రసాదం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మాధవనంద స్వామీజీ ప్రసంగం ఉంటుందని తెలిపారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మహా పాదయాత్రను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆలయాల అభివృద్ధికి ఏకగ్రీవ తీర్మానం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక కుమార్ గల్లి ప్రాంతంలో ఉన్న పాత సిద్ధ రామేశ్వర ఆలయంతో పాటు, కాళికాదేవి ఆలయం, ఊరడమ్మ ఆలయం ఇతర ఆలయాల అభివృద్ధికి పట్టణ వాసులతోపాటు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని కుమార్ గల్లి అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో కాలనీతోపాటు కాలనీ పరిసర ప్రాంతాలలో ఉన్న ఆలయాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని కాలనీ అభివృద్ధి కోసం అఖిలపక్ష నాయకులు సమావేశాన్ని నిర్వహించారు.



## నా రాజకీయ జీవితంలో ఒక్క రూపాయి కూడా ఆశించలేదు

**- ద్రోణవల్లి సతీష్**

**సూర్య- బీర్కూర్**

తన రాజకీయ జీవితంలో ఎవరి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా ఆశించలేదని బీర్కూర్ మాజీ జడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు పై రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆదివారం బీర్కూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసివిలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇక్బాల్ ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 15 లక్షలతో షాదిఖానా నిర్మాణం చేపడితే బిల్లులు ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేయడంతోనే గుండెపోటుతో మృతి చెందారని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు . ఇక్బాల్ నాలుగు నెలల నుంచి అనారోగ్యంతో ఉండి మృతి చెందారని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. మంచి హోదాలో ఉన్న కాసుల సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల గురించి తప్పుగా మాట్లాడుతున్నారని, ఉందాతనం ప్రదర్శించాలని హితవు చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలందరికీ సమన్యాయం చేస్తామని అబద్ధాలు మాట్లాడుతున్నారని, ఒక వర్గానికి అనుకూలంగా పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి 1994 నుంచి 2023 వరకు ప్రతి ఎన్నికలో ఒక్క రూపాయి ఆశించకుండా పనిచేశానని, రూ. కోట్లు సంపాదించానని కాసుల బాలరాజ్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మొరం గురించి మాట్లాడుతున్నారని, ఎవరి వద్ద నుంచైనా, పది రూపాయలు తీసుకున్నట్లు నిరూపిస్తే రూపాయికు 10,000 ఇస్తానన్నారు. ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు ఈ సమావేశంలో మంత్రి గణేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మానవ హక్కుల సహాయక సంగం అధ్యక్షుడిగా మోసర్ల శ్రీకాంత్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా మానవ హక్కుల సహాయక సంగం జిల్లా అధ్యక్షుడిగా మోసర్ల శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్, కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సలీం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రజల హక్కుల కొరకు నిరంతరం పాటుపడతానని తెలిపారు. జిల్లాలోని ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన తాను ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మానవ హక్కుల పరిష్కారంలో అందరికీ న్యాయం జరిగేలా చర్యలకు తన వంతు బాధ్యతగా సహకరిస్తానని ఆయన అన్నారు.

## రెండు ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య మాక్లూర్**

మండలంలోని బోర్గం (కే),చిక్లీ గ్రామాలకు చెందిన రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.ఇంచార్జి ఎస్ఐ లక్ష్మయ్య కథనం ప్రకారం బోర్గం (కే) గ్రామ శివారులో గల పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారాన్న పక్క సమాచారం మేరకు అలాగే చిక్లీ గ్రామంలో అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## పెద్దమల్లారెడ్డిలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

**సూర్య- భిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డిలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామి, వెంకాయల రవి, గ్రామ అధ్యక్షులు చెట్కూరి భూపాల్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహిపాల్, ఎర్రోళ్ల పోచయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం..

**- ప్రతిభా పరీక్షలు విద్యార్థుల భయాన్ని తొలగిస్తాయి...**

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు..**

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కే అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షను నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళిక తో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు.ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్షల రూపాయల ప్యాకేజీని ఇంజనీరింగ్ విద్యార్థులు పొందుతున్నారని దాని కోసం సరియైన గైడెన్స్ తీసుకుని విద్యార్థులు జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని అన్నారు.పరీక్ష అంటే భయాన్ని వదిలి అనుకూల వాతావరణం పెంపొందించుకుంటే ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ప్రిన్సిపాల్ దత్తాద్రి,కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,గంప ప్రసాద్ అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్,మహేష్ నరేష్,ధర్మపురి,శేఖర్,నవీన్,శ్రీ వాణీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మాడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించిన హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పనులను ఆదివారం హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయపాల్ రెడ్డి పరిశీలించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టిచ్చేందుకు ముందుకొచ్చింది.5 లక్షల రూపాయల వ్యయంతో ఇల్లు నిర్మాణం పనులు ఎలా నిర్మాణం చేయాలని హౌసింగ్ అధికారులు మండలానికి ఒకటి మాడల్ ఇందిరమ్మ భవనాన్ని నిర్మాణం పనులు చేపట్టారు. అందులో భాగంగానే లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ మాడల్ భవనాన్ని ఆయన సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారంగానే ఇందిరమ్మ మాడల్ హౌస్ నిర్మాణ పనులు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.ఇట్టి నమూనా ప్రకారంగానే ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని పేర్కొన్నారు.వీరి వెంట డిఈ సుభాష్,ఎంపీడీవో నరేష్,ఏఈ అశోక్ ఉన్నారు.